




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
అక్టోబరు 1, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం: మహేష్ కుమార్

ఢిల్లీ: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముద్దాయిగా నిరూపించబడ్డారని శిక్ష తప్పదని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫార్ములా- ఈ కార్ రేసులో కెటిఆర్ తప్పు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..మూసి సుందరీకరణను బిఆర్ఎస్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దు అని సూచించారు. తెలంగాణకు కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. కేంద్రం దగ్గర బిసి %ళొరి% ఢిల్లీ: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముద్దాయిగా నిరూపించబడ్డారని శిక్ష తప్పదని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫార్ములా- ఈ కార్ రేసులో కెటిఆర్ తప్పు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..మూసి సుందరీకరణను బిఆర్ఎస్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో

(మిగతా 2వ పేజీలో)

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన క్రికెటర్ తిలక్‌వర్మ



హైదరాబాద్: యువ క్రికెటర్ తిలక్ వర్మ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆసియా కప్ ఫైనల్‌లో పాక్‌పై అద్భుతంగా ఆడి భారత్‌ను గెలిపించిన తిలక్‌ను.. సీఎం రేవంత్ సత్కరించి అభినందించారు. అనంతరం సీఎంకు తిలక్‌వర్మ బ్యాటును బహూరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

### అమరవీరుల స్థూపం నుంచి బతుకమ్మలతో మహిళల ర్యాలీ

### ఆడిపాడిన మంత్రి సురేఖ..

### ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు

హైదరాబాద్, సెప్టెంబరు 30 : ట్యాంక్‌బండ్‌పై మంగళవారం సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలతో వచ్చి ఆడిపాడారు. మహిళలు అమరవీరుల స్మారక చిహ్నం నుంచి ర్యాలీగా ట్యాంక్‌బండ్ పైకి చేరుకున్నారు. రంగు రంగుల

(మిగతా 2వ పేజీలో)






## తార్నాక శ్రీకర శ్రీనివాస్ అపార్ట్మెంట్లో ఘనంగా బతుకమ్మ వేడుక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 30.... తార్నాకలో శ్రీకర శ్రీనివాస్ అపార్ట్మెంట్స్ మెట్రో కాస్ట్ అపార్ట్మెంట్స్ లో శ్రీదేవి రమ మల్లి కంటి రమాదేవి నిర్వహించిన బతుకమ్మ సంబరాలు వైభవంగా జరిగాయి. జిహెచ్ఎంసి మాజీ మేయర్ బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తిక చంద్ర రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపి బతుకమ్మ ఆడారు పెద్దలు చిన్నపిల్లలు బతుకమ్మ సంబరాలు పాల్గొన్నారు.



## వివేకానంద యువ కేంద్ర ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ దుర్గా మాత ప్రతిష్ట ఉత్తమ మండపం కు జిల్లాస్థాయి అవార్డు

### అవార్డును ఉత్సవ కమిటీ సభ్యులకు అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో వివేకానంద యువ కేంద్ర ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ దుర్గా మాత ప్రతిష్ట ఉత్తమ మండపం జిల్లాస్థాయి అవార్డును ప్రకటించారు ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి గొల్లూరి గణేష్ సాగర్, రెండు రాష్ట్రాల్లో శ్రీ దుర్గా మాత ప్రతిష్ట ఉత్తమ మండపాలకు ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ అందిస్తున్న అవార్డును వివేకానంద యువ కేంద్ర ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ నాయకులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, రంగారెడ్డి జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాల కమిటీ అధ్యక్షులు ,రాపర్తి సురేష్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సాంప్రదాయాలతో శ్రీ దుర్గా మాత ప్రతిష్ట ఉత్సవాల్లో యువత పాల్గొనేలా వారికి ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వారికి, జిల్లా ప్రతినిధి గొల్లూరి గణేష్ సాగర్ కు ధన్యవాదాలు తెలిపారు. శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ నాయకులు నర్ర ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మాకు దాతలుగా నిలిచిన ప్రతి ఒక్కరి పైన అమ్మవారి దివ్య ఆశీస్సులు ఉంటాయని, సంస్కృతి పరంగా, ఆధ్యాత్మికంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని, మమ్మల్ని గుర్తించిన ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వారికి మా వివేకానంద యువకేంద్ర సభ్యులు గొల్లూర్ గణేష్ సాగర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



## ఓయూ పరిపాలన భవనం ఎదుట నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల ఆందోళన

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 30 ....ఓయూ పరిపాలనా భవనము ఎదురుగా ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన "మహాధర్నా" కార్యక్రమం పెద్ద ఎత్తున ఉద్యోగులు వచ్చి విజయవంతం చేయడం జరిగినది.ఓయూ లో దీర్ఘకాలికంగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ శ్రమదోపిడీకి గురవుతున్న ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు "మినిమం టైంస్కేల్" ను వర్తింపజేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తూ ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో "మహాధర్నా" కార్యక్రమం ద్వారా మా దీర్ఘకాలిక సమస్యను తెలపడం జరిగినది.ఇట్టి మహాధర్నా కార్యక్రమానికి ఓయూ ఎన్జీవోస్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్.ఖదీర్ ఖాన్,ప్రదనకార్యదర్శి బి.వెంకటేష్ యాదవ్ మరియు ఆఫీస్ బేరర్స్,మరియు ఓయూ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజా రావు, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అక్బర్ బేగ్ మరియు ఆఫీస్ బేరర్స్, మరియు ఓయూ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పవన్ కుమార్,మరియు ప్రధాన కార్యదర్శి అఫ్సర్, ఆఫీస్ బేరర్స్ ఈ మహాధర్నా కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగులకు సంఘీభావం తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యచందర్, ప్రదానకార్యదర్శి చేర్యాల.శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాగిణి, ఉపాధ్యక్షులు:డాక్టర్.కె. వీరేశం,యారాల.రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీస్:కట్కూరి.శ్రీకాంత్,యూ. చంద్రశేఖర్, మహ్మద్.ముజాహెద్, మహ్మద్.హుస్సేన్ పాషా,సెక్రెటరీలు:యం. శ్రీనివాస్ రెడ్డి,మరియు జాయింట్ సెక్రటరీ.మన్నే వెంకట్ ముదిరాజ్ ,మరియు శివకుమార్,రాజ్యలక్ష్మి, రోసిలిన్, రంగన్న,కృష్ణ,గీత,అంబరాని,ప్రభాకర్, వెంకట్ రెడ్డి, దినేష్, శ్రీనివాస్, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గాదేవి మండపం వద్ద అన్నప్రసాద వితరణ

### చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్



వార్త మిర్రర్ చౌటుప్పల్, ప్రతినిధి సెప్టెంబర్ 30 : దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. మంగళవారం రోజున చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ ఆవరణలో ప్రతిష్టించిన శ్రీ దుర్గాదేవి మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ మన్మథ కుమార్ పాల్గొని దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,సిఐ మన్మథ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంచికంటి భాస్కర్ గుప్తా, ఎస్సై యాదగిరి, ప్రముఖులు అయ్యాడకు ప్రతాపరెడ్డి,ఢిల్లీ శంకర్ రెడ్డి,సోమవరపు సత్తయ్య, మొగుదాల రమేష్,తిరందాసు జగన్నాథం,దాచేపల్లి విజయ్ కుమార్, బాల్యం వెంకటాచలపతి, కర్నాటి శ్యాంప్రసాద్, ఉత్సవ ప్రతినిధులు ముత్యాల హన్మంత రెడ్డి, రవ్వ విజయ్ కుమార్, సందగళ్ళ నాగరాజు, తాడూరి పరమేష్, బొడిగె బాలకృష్ణ, జక్కార్థి శేఖర్, తాడూరి వెంకటేష్, చింతల తిరుమలరెడ్డి, తొర్పునూరి పరమేష్, బాలగోని గణేష్, గజం ఆనంద్, చెరుకు లింగస్వామి, నలపరాజు శేఖర్, వర్కాల రాము, కామి శెట్టి మని తేజ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### శివాలయ ప్రధాన అర్చకులు కొండూరు నరసింహ శర్మ



వార్త మిర్రర్ చౌటుప్పల్, ప్రతినిధి సెప్టెంబర్ 30 : చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో పురాతన శివాలయంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు కొండూరు నరసింహ శర్మ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో శివాలయ ప్రాంగణంలో అమ్మవారుని ప్రతిష్టించి ప్రతి రోజు కుంకుమార్చన చేస్తామని చెప్పారు. ప్రతినిత్యం అమ్మవారికి పూజా కార్యక్రమం చేసి గ్రామ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని దుర్గామాతను పూజిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ కనక చారి, గడ్డం సత్యమూర్తి, దోర్నాల భాస్కర్, గడ్డం శ్రీను, అమ్మవారు మాల వేసుకున్న భక్తులు పాల్గొన్నారు.



## ఓల్డ్ లాలాపేట్ యాదవ్‌బస్తిలో ఘనంగా అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 30.. సికింద్రాబాద్ నియోజకవర్గం లాలాపేట్ యాదవ బస్తీలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి అదే విధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గణేష్ యాదవ్ తో పాటు స్థానిక మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక

ప్రత్యేక ప్రతినిధి ( వార్త మిర్రర్ ) సెప్టెంబర్ 30 : భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో అరుంధతి యూత్ అసోసియేషన్ కమిటీ హాల్ వద్ద ఈరోజు సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు చేయడం జరిగింది కార్యక్రమానికి పిసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ రాచమల్ల రమేష్ పిట్టల బాలరాజ్ ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా బతుకమ్మ పండుగ మహిళలు ప్రకృతిలో సహజసిద్ధంగా వెలిసిన రంగురంగుల పూలతో బతుకమ్మను ఎంతో చక్కగా పేర్చుకొని కుల మతాలకు



అతీతంగా మహిళలందరూ బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఎంతో విశేషమని అన్నారు తెలంగాణ పండగలు పద్ధతులు భావితారాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు తెలిసే విధంగా ఘనంగా నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



## ఊదరి మహేష్‌ను సన్మానించిన శ్రీ దుర్గా యూత్ ఉత్సవ కమిటీ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 30, : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 13వ వార్డు రామ్ నగర్ కాలనీలో దేవి శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా ఏర్పాటుచేసిన దుర్గామాత ఏర్పాటుకు సహకరించిన కాం గ్రెస్ పార్టీ నాయకుడు ఊదరి మహేష్ ను మంగళవారం దుర్గామాత ఉత్సాహ కమిటీ సభ్యులు మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ కుమార్ పాక చిరంజీవి, కడెం వెంకటేష్,కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.,

## పానగల్ జడ్పీటీసీ స్థానానికి జయరాములు సాగర్‌కి మద్దతుగా

# మహ్మదాపూర్ గ్రామ ప్రజల విజ్ఞప్తి

## జడ్పీటీసీ స్థానానికి జయరాములు సాగర్‌కి అవకాశం ఇవ్వాలి

### మంత్రి జూపల్లికి మహ్మదాపూర్ ప్రజల విజ్ఞప్తి.. ప్రజాభిమానం ఉన్న నాయకుడికి న్యాయం చేయాలని ఆకాంక్ష

పానగల్ : నాయకత్వ లక్షణాలు, ప్రజలతో సుదీర్ఘ అనుబంధం, స్థానిక అభివృద్ధిపై పట్టు ఉన్న వ్యక్తికి పానగల్ మండల జడ్పీటీసీ (జిల్లా ప్రజా పరిషత్ (ప్రాదేశిక నియోజకవర్గ) స్థానాన్ని కేటాయించాలని మహ్మదాపూర్ గ్రామ ప్రజలు మరియు అభిమానులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ స్థానానికి మహ్మదాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ గారి పేరును ప్రముఖంగా పరిశీలించాలని కోరుతున్నారు.

**జయరాములు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం**


జయరాములు సాగర్ గారు 1985 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ద్వారా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. సుమారు నాలుగు దశాబ్దాలుగా ఆయన రాజకీయాలలో చురుకుగా ఉంటూ, ప్రజా సేవకు అంకితమయ్యారు. ఆయన ప్రస్థానంలో ముఖ్యంగా గమనించదగిన అంశాలు..

**ప్రజాసేవలో.. అందరికీ అందుబాటులో..**

ఆయన ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను ఆలకించి, పరిష్కరించ డానికి కృషి చేశారు. ఆయనను నిత్యం ప్రజలకొరకు పరితపించే నాయకుడుగా స్థానికులు గౌరవిస్తారు.

**రెండుసార్లు సర్పంచ్‌గా విజయం..**

2013 నుంచి 2023 వరకు, పది సంవత్సరాల పాటు మహ్మదాపూర్ గ్రామ సర్పంచ్‌గా రెండు సార్లు బాధ్యతలు నిర్వహించారు. ఈ పదవీ కాలంలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, స్థానిక సంస్థల పరిపాలనలో తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. 2018లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పెద్దపెద్ద నాయకులు జయరాములుని ఓడించడానికి విశ్వప్రయత్నాలు చేశారు. ప్రజాఆశీర్వాదంతో ఆయన మళ్లీ సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు.



**మరోమారు ప్రజాసేవలో..**

ప్రజాసేవలో నిరంతరం అందరికీ అందు బాటులో ఉన్నాను. రెండు పర్యాయాలు సర్పం చ్‌గా మహ్మదాపూర్ గ్రామాన్ని అభివృద్ధి వైపు పయనించేలా చేశాను. గ్రామానికి సీసీ రోడ్లు, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వం నుంచి పూర్తి సహాయం అందేలా చూసాను. మరోమారు ఇలాగే సేవలందిం చాలనుకున్నా. ఈ సారి పానగల్ మండలం నుంచి జడ్పీటీసీగా అవకాశం నాకు కల్పిం చాలని మంత్రి వర్యులు జూపల్లి గారికి నా తరపున మా గ్రామ ప్రజల తరఫున విన్నపం.

- జయరాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**జడ్పీటీసీ స్థానానికి కేటాయింపు అవసరం**

జయరాములు సాగర్ గారు ముచ్చటగా మూడోసారి కూడా మహ్మదాపూర్ గ్రామ సర్పంచ్ పదవిని చేపట్టడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో, స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో భాగంగా ఈసారి మహ్మదాపూర్ గ్రామ సర్పంచ్ స్థానాన్ని ఎస్సీ (మహిళ) వర్గానికి కేటాయించడం జరిగింది. ఈ అనూహ్య రిజర్వేషన్ మార్పు కారణంగా, గ్రామాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న ఆయన సర్పంచ్ పదవికి పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. అయితే, ఆయనకున్న అనుభవం, ప్రజల్లో ఉన్న ఆదరణ, మండల స్థాయి సమస్యల పట్ల ఉన్న అవగాహన దృష్ట్యా, పానగల్ మండల అభివృద్ధికి ఆయన సేవలను వినియోగించుకోవడం అత్యవసరం. ఆయన సేవలను మరింత విస్తృత స్థాయిలో వినియోగించుకునేందుకు వీలుగా, పానగల్ మండల జడ్పీటీసీ స్థానాన్ని జయరాములు సాగర్ గారికి కేటాయించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి విన్నపం**

స్థానిక నాయకత్వ సామర్థ్యాన్ని గుర్తించి, ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవలసిందిగా గౌరవనీయులైన మంత్రి వర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారిని కోరుతున్నారు. జయరాములు సాగర్ గారికి జడ్పీటీసీ స్థానం కేటాయిస్తే, ఆయన అనుభవం మండల అభివృద్ధికి దోహదపడుతుందని, ఇది పార్టీకి కూడా బలమవుతుందని మద్దతుదారులు విశ్వసిస్తున్నారు. ప్రజా సేవలో సుదీర్ఘ అనుభవం, నిరూపితమైన పరిపాలనా దక్షత ఉన్న జయరాములు సాగర్ గారికి పానగల్ జడ్పీటీసీ స్థానం కేటాయించడం ద్వారా స్థానిక ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని, మండలంలో మరింత వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన మద్దతుదారులు, గ్రామ ప్రజలు బలంగా కోరుకుంటున్నారు.



## శిల్పారామం బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు.....

మాదాపూర్ వార్త మిర్రర్ :మాదాపూర్ లో నీ శిల్పారామం లో నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సద్దుల బతుకమ్మ ను నిర్వహించుకున్నారు. శిల్పారామం మరియు సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారి సంయుక్త నిర్వహణలో లోక్ కళా యాత్ర జానపద నృత్యోత్సవం ఎంతగానో అలరించింది. తెలంగాణ కోలాటం, జమ్మూ డోంగ్రి నృత్యం, పంజాబ్ భాంగ్రా నృత్యం, చత్తీస్గర్డ్ గెడి నృత్యం, మహారాష్ట్ర సొంగి ముఖవాటే మాస్క్ డాన్స్ నృత్య లు ఎంతగానో అలరించాయి. డాక్టర్ రమాదేవి గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మామవతు శ్రీ సరస్వతి, అందముగా, హిరణ్మయిమ్ లక్ష్మి, కృష్ణ జనన శబ్దం, అలువేలుమంగా, భో శంభో అంశాలను నిషిక, ప్రేరణ, శ్రీజ, ధనుష్య, దివ్య, హర్షిని, మానస, సురేఖ, మధులిక, షణ్ముఖ ప్రియా, పల్లవి, శ్లోక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## పాక్ ఆటగాళ్ల స్లెడ్జింగ్కు సమాధానం ఆసియా కప్ గెలవడమే....తిలక్....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ఆసియా కప్ గెలవడం దూకుడుగా ఉన్న ప్రత్యర్థి జట్టుకు "ఉత్తమ సమాధానం" అని మిడిల్ ఆర్డర్బ్యాటర్ తిలక్ వర్మ అన్నారు. హైదరాబాద్ శేరిలింగంపల్లి లోని "లెగాల క్రికెట్ అకాడమీ" ని సందర్శించాడు. ఈ సందర్భంగా తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ..టైటిల్ పోరులో తన మ్యాచ్ గెలిచే హాఫ్ సెంచరీలో పాకిస్తాన్ ఆటగాళ్ల ఒత్తిడి మరియు మాటలతో రెచ్చగొట్టారని అవన్నీ తట్టుకొని నిలబడ్డాం అని వెల్లడించారు. ప్రారంభంలో కొంత ఒత్తిడి మరియు భయాలు ఉన్నా.. కానీ నేను నా దేశాన్ని అన్నింటికంటే ముందు ఉంచాను.



## హాపిజ్ పేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట గ్రామం ఆలయ కమిటీ, హనుమాన్ యూత్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో "అంగరంగా వైభవంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన బతుకమ్మ టీం సభ్యులకు ప్రోత్సాహక బహుమతుల అందజేశారు మొదట బహుమతి గాను 50 గ్రాముల వెండి లక్ష్మి నాణేన్ని అందజేశారు.రెండవ బహుమతికి 30 గ్రాముల లక్ష్మి నాణేన్ని అందజేశారు. మూడవ బహుమతిని 10 గ్రాముల వెండి లక్ష్మి నాణేన్ని అందజేశారు.ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా బాలింగ్ సత్తయ్య మెమోరియల్ ఫౌండేషన్ తరపునుంచి వారి తనయుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ విజేతలకు బహుమతులను అందజేశారు, మొదట బహుమతిని 15,000రెండవ బహుమతిని 10,000,మూడో బహుమతిని 5000 రూపాయలను విజేతలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా బాలింగ్ గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. బతుకమ్మ సంబరాల కార్యక్రమం ఇంతటి విజయవంతం కావటం తనకి ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు, ఈ కార్యక్రమం ఇంతటి విజయవంతం కావటానికి కారణం ఐనా ప్రతి ఒక్క మహిళాసోదరి మణులకు ,ప్రజలకు, అందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే ఆలయ కమిటీ వారికి హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు



## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల ముఖ్య సమావేశం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జెడ్పిటిసి ఎంపిటిసి మరియు గ్రామపంచాయతీ ఎన్నికల ముఖ్య సమావేశం జరిగింది ఈ సమావేశం లొరంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తొ పాటు అన్ని పార్టీలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి ,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ తో పాటు పలువురు ప్రముఖులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే. కటిక రెడ్డి కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ముఖద్వారం ఆర్చి నిర్మాణం

### ముఖద్వారం నిర్మాణదాత కటిక రెడ్డి అరవింద్ రెడ్డి తో కలిసి ఆర్చిని ప్రారంభించిన

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, 30 సెప్టెంబర్:బి ఏన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయ నగర్ కాలనీలో కీ!!శే!! కటికరెడ్డి కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి నిర్మించిన శ్రీశ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయం వారి ముఖాద్వారం (ఆర్చ్ )ని ముఖ్య అతిధిగా హాజరైన ఎల్ బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్ట రాజశేఖర్ రెడ్డి, వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గాని శ్రీధర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనిల్ చౌదరీ, సీనియర్ నాయకులు సుమన్ గౌడ్, సామ బుచ్చి రెడ్డి, సతీష్ గౌడ్, ఉపాధ్యక్షులు సందడి సందీప్ రెడ్డి, మనోజ్ గౌరీశెట్టి, కాజా శ్రీనివాస్, నరేందర్ గౌడ్,శ్రీ లక్ష్మి నరసింహా స్వామి టెంపుల్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి, కన్వీనర్ వెంకటేశ్వర్ రావు, వైస్ చైర్మన్ కృష్ణారావు, సత్యనారాయణ రెడ్డి, కాలనీ కన్వీనర్ పుల్లారెడ్డి, కో కన్వీనర్ రఘురామ్ నేత, గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, సెక్రటరీ శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు వెంకటరమణ, పాపారావు, నారాయణ మరియు కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, టెంపుల్ కమిటీ సభ్యులు,పలు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సాయి సిద్దును హింసించిన వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డికి శిక్ష పడాలి



మిర్యాలగూడ , సెప్టెంబర్ 30:-( వార్త మిర్రర్) ఈ నెల 9న కొత్తపేట తండాకు చెందిన గిరిజన లంబాడ యువకుడిని పోలీసులు చిత్రహింసలకు గురి చేశారని బాధితుడు చేసిన ఆరోపణల నేపథ్యంలో మానవ హక్కుల వేదిక బృందం బాధితుడుని, గ్రామస్తులను మంగళవారం కలిసి వివరాలు సేకరించింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం కొత్తపేట తండాకు చెందిన 25ఏళ్ల ధనావత్ సాయి సిద్దు నిరుపేద గిరిజన యువకుడు. తండ్రి మరణానంతరం చదువు మధ్యలో ఆపేసిన సిద్దు, కుటుంబానికి ఏకైక దిక్కుగా మారి, వ్యవసాయం చేసుకోవటానికి సొంత భూమి, ఉండటానికి సరైన ఇల్లు లేక గత 7 సంవత్సరాలుగా ఆటో నడుపుకుంటూ కుటుంబ పోషణ చేసుకుంటున్నాడు. ఇద్దరు పిల్లలు, భార్య , తల్లీ అతనిపై ఆధారపడి ఉన్నారు.ఈ నెల 2న సొంత అన్నపై అకారణంగా మద్యం మత్తులో దాడి చేసిన పొరుగు కుటుంబంతో సిద్దు ఘర్షణ పడ్డాడు. ఈ నేపథ్యంలో ఇరు కుటుంబాలు పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. ఈనెల 9న వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఉదయం ఆరు గంటలకే ఇద్దరు కానిస్టేబుళ్లను సిద్దు ఇంటికి పంపి, కొట్టుకుంటూ స్టేషన్కు పిలిపించాడు. స్టేషన్ పై గదిలో పెద్ద రబ్బరు పట్టాలు, కర్రలతో ఎస్ఐ ఇద్దరు కానిస్టేబుల్లు కలిసి సిద్దును, భూమిలేని నువ్వు యూరియా ధర్నాలో ఎందుకు పాల్గొన్నావు లంబాడా కొడకా అంటూ తిడుతూ కొట్టారాన్నారు. ఈ నెల 3న రైతులందరూ మండల కేంద్రంలో యూరియా కోసం చేసిన ఆందోళనలో సిద్దు పాల్గొన్నాడనో లేక సిద్దుపై ఫిర్యాదు చేసిన పొరుగు కుటుంబం ఇచ్చిన లంచాలో లేక పైస్థాయి రాజకీయ నాయకుల ఆదేశాలో లేదా ఎస్ఐ అంటే చట్టానికి అతీతమనే ఎస్ఐ అహంకారమో తెలియదు గానీ సిద్ధూను దారుణంగా కొట్టాడన్నారు. నడవలేని స్థితిలో ఆ యువకుడు కోర్టులో జడ్జి ముందే నేలపై పడిపోయాడన్నారు. 20 రోజుల అనంతరం కూడా అతను ఇంకా నడవలేని స్థితిలోనే ఉన్నాడన్నారు.ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా రాష్ట్రంలో పోలీసుల బలహీన కులాలకు చెందిన ఎస్సీ, ఎస్టీలను చిన్న చిన్న ఆరోపణలపై కులం పేరుతో తిడుతూ, కొడుతూ, కొన్నిసార్లు లాకప్లలోనే చంపుతున్నారు. అనేక సంఘటనలు నిరంతరం పునరావృతం అవుతూనే ఉన్నాయని అయిన పోలీసులపై ఏ ప్రభుత్వమూ చర్యలు తీసుకోవడం లేదు, ఆసరాగా పోలీసులు సామాన్య ప్రజలపై అఘాయిత్యాలకు, దౌర్జన్యాలకు, అక్రమ సంపాదనలకు తెగబడుతున్నారుప్రజాస్వామ్య బద్ధ పరిపాలనను ఏడవ హామీగా ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీ అమలు కోసం ఎటువంటి ప్రయత్నం చేయటం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పోలీసు శాఖ ప్రక్షాళన చేపట్టాలి. చట్ట బాహ్య, అనైతిక ప్రవర్తన కలిగిన, అమాయక సాయి సిద్ధుని హింసించిన వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. అతనికి సహకరించిన కాన్స్టేబుల్ ముగ్గురిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. ఒక సాధారణ పౌరుడు మరొక పౌరునిపై చేయి చేసుకుంటే ఎటువంటి శిక్ష పడాలో పోలీసులకూ అదే శిక్ష పడాలన్నారు. సాయి సిద్ధు కుటుంబానికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో వచ్చే పరిహారం వెంటనే అందించి ఆర్థికంగా ఆదుకోవాలన్నారు.నిజ నిర్ధారణ బృందంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్య, రాష్ట్ర కార్యదర్శి టి.హరికృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ల రోహిత్, దిలీప్ కుమార్, వెంకటనారాయణ, ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి దశరథ, సభ్యులు గురవయ్య, వెంకటరమణ, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు పి.శంకర్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడ నుండి అన్ని పోతున్నాయి

### మిర్యాలగూడ లోనే టైప్ పరీక్ష కేంద్రం పోయింది

### మట్టిమనిషి పాండురంగారావు



మిర్యాలగూడ సెప్టెంబర్ 30:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం నుండి ఒకొక్క ముఖ్య ప్రభుత్వ కార్యాలయాలు తరలి పోతున్నాయని మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు ఆవేదన వ్యక్తం చేశారు. మిర్యాలగూడ ఒకప్పుడు లోక్ సభ నియోజకవర్గం అది నల్లగొండగా మారిపోయిందన్నారు.మిర్యాలగూడ జిల్లా కావాల్సి వుండే అది కూడా కాకుండా పోయిందన్నారు.కొన్ని ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యాలయ విభాగాలు కూడా పోయినవి. 50 ఏండ్ల నుంచి మిర్యాలగూడలో పేద పిల్లలు పాల్గొనే టైప్ పరీక్ష కేంద్రం కూడా వెళ్లి పోతుందన్నారు. శంకరన్ సార్ స్ఫూర్తితో పని చేయాల్సిన ప్రభుత్వ ఉన్నత అధికారులు పక్తు రాజకీయ నాయకుల్లా ప్రవర్తిస్తున్నారు.మిర్యాలగూడ పట్టణంలో దాదాపు 10 టైపు నేర్పే సంస్థలు వున్నాయి. ఒక సంవత్సర కాలంలో వెయ్యి మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నది ఎస్సీ ఎస్టి బిసి, మైనార్టీ, దళిత సబ్బ%శీ%డ వర్గాల సకల బహుజనుల పిల్లలు ఇంకా ఎక్కువమంది తగిన స్థోమత లేక పాల్గొన లేక పోతున్నారు. మిర్యాలగూడ నుండి నల్లగొండకు పరీక్ష కేంద్రాన్ని తరలించడం అన్యాయమన్నారు.ప్రపంచం లో వేల కి.మీ దూరం నుంచి ఇంటర్వ్యూలు చేస్తూ ఉద్యోగాలు చేస్తున్న ఆధునిక సాంకేతిక కాలంలో చిన్న పరీక్షలు కోసం అంత దూరం పంపడం అనేది అధికారుల అహం తెలివి తక్కువ తనమన్నారు.50 సంవత్సరాలుగా మిర్యాలగూడలో నిర్వహిస్తున్న టైప్ పరీక్షలు మిర్యాలగూడలోనే నిర్వహించాలని అధికారులను కోరుతున్నామన్నారు.శ్రీనివాస్ అనే ఒక ఆదర్శవంతుడైన టైప్ నేర్పే సంస్థ యజమాని పరీక్షల విషయంలో తలెత్తిన సమస్య కలిగించిన మానసిక వేదనతో జనవరిలో పరీక్షలకు ముందు పరాకుతో షెట్టర్ వేస్తు, కింద పడి దాదాపు తొమ్మిది నెలలు మంచాన ఉండి మొన్న చనిపోయాడుఅతని మరణానికి అధికారుల అనాలోచిత నిర్ణయమే కారణమన్నారు.అధికారులు ప్రజా ప్రతినిధులు పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మిర్యాలగూడాలోనే పరీక్షలు సీసీ కెమెరాలు, పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ , సెప్టెంబర్ 30:-( వార్త మిర్రర్)త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్రజెండాకు ప్రజలు మద్దతు నిలవాలని సిపిఎం అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకున్నట్లైతే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం నిర్వహించే ఎర్రజెండాకు ఎన్నికల్లో ప్రజలు మద్దతు నిలిచి అత్యధిక స్థానాలకు గెలిపించాలని కోరారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన రిజర్వేషన్ కేటాయింపులో అవకతవతలు జరిగాయని, వాటిని సవరించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. రైతులు పడుతున్న కష్టాలను వెంటనే తీర్చాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, రేమిడాల పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, బావాండ్ల పాండు, అయూబ్, తిరుపతి రామ్మూర్తి, జటంగి సైదులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 30:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల దుర్గా మాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మంగళవారం పాల్గొని పూజలు చేశారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రాసన వితరణ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, రమేష్ నాయక్, బిసి నాయకులు తిరుమలగిరి అశోక్, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, నాయకులు, బ్రదర్స్ పాల్గొన్నారు..



# ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

మిర్యాలగూడ, సెప్టెంబర్,:-30 (వార్త మిర్రర్)

స్థానిక సంస్థలను బలోపేతం చేసే గ్రామపంచాయతీ జెడ్పిటిసి,ఎంపీటీసీ లకు అక్టోబర్ 9 వ తేదీ నుండి న నిర్వహించబోయే ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని మిర్యాలగూడ పట్టణంలోని కార్యక్రమం స్థానిక ఎస్వి గార్డెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ, తహసిల్దార్ సురేష్ లు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనే అధికారులు ఎన్నికల విధులపై అవగాహన ఏర్పాటు చేసుకొని ఎన్నికలను ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించడానికి ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులచే నిర్వహిస్తున్నామని దీనిని అధికారులు సద్వినియోగం చేసుకొని ఎన్నికల నియమావళి పై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకోవాలని, బ్యాలెట్ బాక్స్ లను ఎలా సీల్ చేయాలి, వాటిని ఎన్నికల్లో ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా బాక్సులను ఉపయోగించి శిక్షణ ఇచ్చామని, ఎన్నికలకు సంబంధించిన ఫామ్ -25 , పి ఓ డైరీ, డిక్లరేషన్ లను పూరించడం, వాటి ద్వారా ఓటరు ఓటు హక్కును వినియోగించుకునేటట్లు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ పి ఓ రాఘవరావు, ఎంఈఓ బాలు నాయక్, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య,



సైదిరెడ్డి మండల పరిషత్ సూపరింటెంట్ కరుణాకర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సనాతన ధర్మంతోనే విశ్వకళ్యాణం...దేశహితమే సంఘ లక్ష్యం...

**జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు...**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కొత్తపేట్ శాఖ ఆధ్వర్యంలో శతజయంతి సందర్భంగా మంగళవారం గ్రామంలో గల రెడ్డీస్ పంక్షన్ హాల్ ఘనంగా విజయదశమి ఉత్సవం నిర్వహించారు. గ్రామంలో సంఘ పరిచయం గూర్చి మాట్లాడుతూ హిందువులందరు ఐక్యంగా ఉండి పార్టీలకు అతీతంగా సనాతన ధర్మ పరిరక్షణకు పాటుపడాలనీ, ఆర్.ఎస్.ఎస్ లేకుంటే ప్రస్తుతం మనము మన దేశమే లేదని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు మాట్లాడుతూ సనాతన ధర్మంతోనే విశ్వకళ్యాణం సాధ్యమవుతుందని, దేశహితమే ధ్యేయంగా సంఘం పని చేస్తుందని, నిత్య శాఖ ల ద్వారా జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తుందని, అటువంటి మహోన్నత జాతీయవాద వ్యక్తుల ద్వారా, దేశభక్తి కలిగిన పరిపాలకుల ద్వారా దేశం అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిర్మితమౌతుందనీ, విశ్వగురు స్థానం వైపు అడుగులు వేస్తుందని, దేశ పరమవైభవ స్థితి సాధనే ధ్యేయమని అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో కార్యకర్తలు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆహారం, మందులు పంపిణీ చేసి వేలాది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం పలు రకాల విభాగాలతో సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని అన్నారు. దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు "పంచ పరివర్తన' కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు. అసురుల మీద దైవ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, చరిత్రలో ఎప్పుడైతే అధర్మం విస్తరిస్తుందో అప్పుడు మహానుభావులు అవతరిస్తారని, అదే క్రమంలో 1925 లో డాక్టర్ హెడ్గేవార్



ఆర్.ఎస్.ఎస్ స్థాపన చేసి దేశంలో ధర్మ ప్రతిష్టాపనకు నాంది పలికారని వివరించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ స్వయం సేవకులు సమా జాన్ని సంఘటితం చేసి 500 వందల ఏళ్ల పోరాటం తర్వాత అయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మాణాన్ని సాధ్యంచేశారని, తిరుమల తిరుపతి పరిరక్షణ సమితి ద్వారా మత మార్పిడి ప్రయత్నాలను అడ్డుకున్నారని, కాశ్మీర్లో 370వ ఆర్టికల్ రద్దుకు దోహదం చేశారని ఆయన గుర్తు చేశారు. సేవా, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆర్.ఎస్.ఎస్ ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవో)గా నిలిచిందని చెప్పారు. మన పిల్లలకు చిన్నతనం నుండే మనం సాంస్కృతి సాంప్రదాయాలు నేర్పుతూ ఆచరింపజేయించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, కొత్తపేట కు సంఘాన్ని తెచ్చిన స్వయం సేవకులు చిలువేరి రామస్వామి, పుల్ల కిషన్, అబ్బారి శంకర్, డాక్టర్ గంగాధర్, కడ భూమన్న, గుగ్గిలం రాము, పరుగుల శేఖర్, గుగ్గిళ్ళ రవి, తునికి నరేష్, కోల కిషన్, కోట రాజేష్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మాజీ ఉప సర్పంచ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేద కార్మికులకు చీరలు అందించిన రవీందర్ యాదవ్.....

**బతుకమ్మ, దసరా సందర్భంగా అందజేత**

**ప్రభుత్వం చీరలకు ఇవ్వకుండా దగా చేస్తుంది**

**పేదలు సంతోషంగా పండుగను జరుపుకోవాలి**

**కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఎగ్గొట్టిన వాటితో సహా మహిళలకు ఇస్తాం**

**భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లిలోని పేద కార్మికులకు భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ చీరలు అందజేశారు. రవీందర్ యాదవ్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ కార్మికులకు బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా కానుకగా మహిళలకు చీరలను పంచారు. పలువురు కార్మికులు రవీందర్ యాదవ్ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా చీరలను అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా ఇస్తున్నట్లే ఈ ఏడాది కూడా మహిళలకు, పేదలకు దసరా కానుకను అందించానని తెలిపారు. భారాస అధినేత కేసీఆర్ హయాంలో మహిళలకు బతుకమ్మ చీరలు అందేవన్నారు.



కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది చీరలు ఇవ్వకుండా మహిళలను దగా చేస్తుందని విమర్శించారు. రెండు చీరలు ఇస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక్క చీరను కూడా అందించలేదన్నారు. పేదలకు చేయాలని మనస్సున్న మహారాజు ఒక్క కేసీఆర్ మాత్రమేనని మరోసారి స్పష్టం అయ్యిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దోచుకోవడమే తప్ప పేదలకు సాయం అదించే గుణం కాదని రుజువైందని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో భారాస అధికారంలోకి వస్తుందని, ఇప్పుడు ప్రభుత్వం ఎగ్గొట్టిన చీరలతో సహా కేసీఆర్ ప్రభుత్వంలో అందిస్తామని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

# యాచారం గాండ్లగూడెం గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ ఉత్సవాలు

**బతుకమ్మ ఆటపాటలతో ఆకట్టుకున్న సద్దుల బతుకమ్మ సంబరాలు.!**

యాచారం వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక గా నిలిచిన సద్దుల బతుకమ్మ పండుగను గాండ్ల గూడెం మహిళలు మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు పలు రకాల తీరక్క పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలను పాడి ఆటలు ఆడారు. గంగమ్మ తల్లి ఒడిలో బతుకమ్మలను వదిలారు, కార్యక్రమంలో గాండ్ల గూడెం ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు



# స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై పుణ సమీక్ష చేసి ఎస్సీలకు న్యాయం చేయాలి

దేవరకొండ సెప్టెంబర్ 30 వార్త మిర్రర్ :

దేవరకొండ మండల కేంద్రంలో స్థానిక ఐబి బంగ్లాలో దేవరకొండ నియోజకవర్గం ఎస్సీ నాయకులు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో ఎస్సీ రిజర్వేషన్ల ప్రకారం రిజర్వేషన్లు అమలు కావడంలేదని ఎస్సీలకు కేటాయించినటువంటి 15% కేటాయించకుండా అధికారులు నిర్లక్ష్యంగా ఎస్సీల పట్ల వ్యవహరించారు అనేది స్పష్టంగా కనిపిస్తా ఉన్నదని, ఈ సందర్భంగా తెలిపారు అదేవిధంగా భారత రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 243డి అమెండ్మెంట్ 73 ప్రకారం ఎస్సీలకు కేటాయించినటువంటి 15 శాతాన్ని తగ్గించి అధికారులు ఎస్సి పట్ల నిర్లక్ష్య వివరించడం అనేది స్పష్టంగా కనిపిస్తా ఉన్నది కావున అధికారులు వెంటనే ఈ యొక్క రిజర్వేషన్లను పునసమీక్ష చేసి ఎలక్షన్ నోటిఫికేషన్ ఇవ్వాలని సందర్భంగా డిమాండ్ చేస్తా ఉన్నాం . అదేవిధంగా గతంలో 1962లో ఎస్సీ నియోజకవర్గంగా ఉన్నటువంటి దేవరకొండ లో ఇప్పటివరకు ఎస్సీలకు సరైన గుర్తింపు లేదు అనేది స్పష్టంగా అర్థమైతా ఉన్నది అదేవిధంగా గత రెండు దశాబ్దాలుగా దేవరకొండ నియోజకవర్గంలో రాజకీయంగా ఎస్సీలకు సరైన అవకాశాలు ఇవ్వకుండా,గత రెండు దశాబ్దాలుగా దేవరకొండ నియోజకవర్గం లో ఎస్సీలకు రాజకీయంగా సరైన అవకాశాలు కల్పించడం లేదు అనేది వాస్తవం కాబట్టి ఇప్పటికైనా అధికారులు రూల్ అఫ్ రిజర్వేషన్ పాటిస్తూ అందరికీ సమన్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ ఎస్సీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా నేటి నుండి 9వ తారీకు వరకు దశలవారీగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతూఉంటదని, అధికారులు ఎస్సీపై రిజర్వేషన్ పూర్తి స్థాయిలో సమీక్ష చేసి ఎస్సి లకు కేటాయించిన శాతాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసే విధంగా, అమలు చేసే వరకు కూడా మా పోరాటం చేసావని సందర్భంగా తెలియచేసారు . అదేవిధంగా నాలుగు మండలాల్లో ఎస్సీలకు మండల పరిషత్ లో అవకాశాలు లేకుండా జిల్లా పరిషత్ లో పరిషత్తులు అవకాశాలు లేకుండా చేసినటువంటి అధికారుల తీరును ఎండగడుతూ అవసరం అనుకుంటే రాష్ట్ర అత్యున్నత న్యాయస్థాయికుట్లో



కూడా ఫిర్యాదు చేసి అధికారులను దోషులుగా ఆ కోర్టులో నిలబెడతామని తెలియజేశారు కాబట్టి వెంటనే అధికారులు దీనిపైన పునాసమీక్ష చేసి ఎస్సీలకు సరైన న్యాయం కల్పిస్తారని సందర్భంగా కోరుతున్నాం అదేవిధంగా రేపు జరగబోయే ఒకవేల అధికారులు కనుక ఇట్టి నిర్ణయం పైన వెనక్కి పునసమీక్ష చేయక లేక పోతే వెంటనే ఎస్సీలు దేవరకొండ నియోజకవర్గం అందరూ కూడా రేపు జరగబోయే ఎలక్షన్ బహిష్కరించడమే కాకుండా ఎస్సీల ఉనికి కోసం ఎస్సీల ఆశాకత కోసం భారీ ఎత్తున సభలు కూడా నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేసుకుంటూ . ఈ కార్యక్రమంలో ఎస్సీ సంఘాల నాయకులు డాక్టర్ రేకుల రాజారావు,న్యాయవాది ఎర్ర కృష్ణ జంభవ్,నల్ల వెంకటయ్య,ఏకుల సురేషు, చెన్నయ్య,నూనె సురేషు,బిక్షపతి,సైదులు, అశోక్,జితేందర్,టైగర్ జీవా,యాదగిరి,రెవిల్లి ముత్యాలు పాల్గొన్నారు.



## వ్యవసాయ శాస్త్రంలో డాక్టరేట్ పొందిన గుడ్ల మహేష్ కు ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30 జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గుడ్ల మహేష్ వ్యవసాయ శాస్త్రంలో పీఎచ్ డీ చేసి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ లావణ్య గోవిందుల జలపతి మాట్లాడుతూ ఉన్నత విద్యతోనే సమాజంలో గౌరవం పొందవచ్చును కావున వ్యవసాయ కుటుంబంలో జన్మి%శీ%చిన మహేష్ ను గ్రామంలో యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్య వైపు ద్రుష్టి సారించి రాణించాలి అని అన్నారు. అనంతరం గుడ్ల మహేష్ ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి అగ్రికల్చర్ లో డాక్టరేట్ పొందడం గర్వకారణంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి, పాదం వెంకటేశ్, ముదిరాజ్ లయన్ యూత్ అధ్యక్షులు పిట్టల హరీష్, మడిగెల మల్లేష్, గట్టు అరుణ్, మానాల మహేందర్, బలజపెల్లి భీమయ్యా, ఆముదాల మదుకర్, చింతపండు తిరుపతి, చింత పండు రాజు, గుడ్ల విజయ భాస్కర్, ఎనగందుల ప్రశాంత్, పంచాయితీ కార్యదర్శి జీవన్, మ్యాడవరం ప్రశాంత్, విజయ్ పాల్గొన్నారు.



# అల్లీపూర్ లో దుర్గాదేవికి ఘనంగా బోనాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కచేరి వాడ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి కి అంగరంగ వైభవంగా బోనాలు ఘనంగా సమర్పించడం జరిగింది. మహిళామూర్తులు ఉపవాసం ఉండి భక్తి శ్రద్ధలతో పరమాన్నం అన్నం వండి బోనం నెత్తిమీద పెట్టుకొని డిజె సౌండ్ , డప్పు వాయిద్యాలతో పురువీధుల గుండా పోతురాజుల విన్యాసంతో శివసత్తుల విన్యాసాలతో ముందుకు వెళ్తూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల పై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

# శివాలయ ప్రధాన అర్చకులు నరసింహ శర్మ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో పురాతన శివాలయంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు కొండూరు నరసింహ శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో శివాలయ ప్రాంగణంలో అమ్మవారుని ప్రతిష్టించి ప్రతి రోజు కుంకుమార్చన చేస్తామని చెప్పారు, ప్రతినిత్యం అమ్మవారికి పూజా కార్యక్రమం చేసి గ్రామ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని దుర్గామాతను పూజిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ కనక చారి, గడ్డం సత్యమూర్తి, దోర్నాల భాస్కర్,గడ్డం శ్రీను మరియు అమ్మవారు మాల వేసుకున్న భక్తులు పాల్గొన్నారు






## శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో అన్న ప్రసాదం వితరణ

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 : వస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీశ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో నందనవనం కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జువ్వగోని రాజు గౌడ్ ఆధ్వర్యంలోఅన్న ప్రసాదం వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ హాజరై అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో శ్రీశైలం పాండు పర్వతాలు మధు తెలంగాణ కృష్ణ మేడియాదగిరి సాయి వెంకట్ విజయ్ నాగరాజు మహేష్ రాజు రామానుజులుభవాని నందనవనం కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బస్వాపురం గ్రామంలో జై దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం

**శ్రీదుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భక్తుల, పేదల, అనాధల ఆకలి తీర్చడమే మా ప్రధాన లక్ష్యం.!**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లాలో శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బస్వాపురం గ్రామంలో జై దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ శ్రీ దుర్గామాత మండపం వద్ద నిత్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎక్కడ లేని విధంగా బస్వాపురం గ్రామంలో నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నారుజై దుర్గా భవాని ఉత్సవ కమిటీ నాయకులు వార్త మిర్రర్ జిల్లా ప్రతినిధి తో మాట్లాడుతూ శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల్లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంతో భక్తులు, పేదలకు, అనాధల ఆకలి తీర్చడమే మా లక్ష్యం అని అన్నారు, ప్రతి ప్రతిరోజు శ్రీ దుర్గా మాత మండపం వద్ద అత్యంత విశిష్టమైన, ఆధ్యాత్మికమైన, అమ్మవారికి పవిత్రమైన పూజలు నిర్వహిస్తూ మా నిత్య అన్నదానంతో అమ్మవారి ఆశీస్సులు మా గ్రామం పైన ఉంటాయని, పాడి పంటలు, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించాలని వారు తెలిపారు, మా దుర్గామాత ఉత్సవ కమిటీకి దాతలుగా నిలిచిన భక్తులకు దుర్గాదేవి అనుగ్రహం ఉండాలని,మా అన్నదాన కార్యక్రమం దాతలకు సంతృప్తినిస్తుందని, మరియు దాతల జీవితాల్లో సానుకూల మార్పులను తీసుకొస్తాయని తెలిపారు

# ఇగ్నో ఉపకుల పతికి గ్రంథాలయ శాస్త్ర విభాగం , టీఎస్ఎల్ఏ ఆధ్వర్యంలో ఘన సన్మానం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 30.... గ్రంథాలయ శాస్త్ర విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలంగాణ గ్రంథాలయ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో దేశంలోని తొలి మహిళా గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకురాలు ప్రపంచంలోనే అతిపెద్ద దూర విద్య విశ్వవిద్యాలయానికి ఉపకులపతి కి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి గ్రంథాలయ శాస్త్ర విభాగ అధ్యాపకులు డా. విజయకుమార్ మిడతనపల్లి స్వాగత ఉపన్యాసం చేశారు.ఈ యొక్క కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సి.కాసిం, సభ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ శాస్త్రంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ ఆవిర్భావం మైలురాల గురించి గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకులు డా. లక్పతి నాయక్ వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిఎస్ఎల్ఏ అధ్యక్షుడు ఆచార్య ఎన్ లక్ష్మణ్ రావు, జనరల్ సెక్రెటరీ డాక్టర్ రవికుమార్ చేగోని గ్రంథాలయ ఉద్యమ నేపథ్యం గురించి వివరించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి ఆచార్య ఉమా కంజి లాల్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని, గ్రంథాలయ శాస్త్ర వృత్తిని ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని అదేవిధంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, రోబోటిక్ వంటి అధునాతన శాస్త్ర పద్ధతిని ఉపయోగించుకొని గ్రంథాలయంలో సేవలు అందించాలని అన్నారు. భవిష్యత్తులో ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి సహాయ సహకారాలు ఉస్మానియా యూనివర్సిటీ గ్రంథాలయశాస్త్ర విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రంథాపాలకులు డా. చక్రవర్తి, డా. యాదగిరి శివకుమార్ జనార్ధన్ రెడ్డి దుర్గాప్రసాద్ గ్రంథాలయా శాస్త్ర పరిశోధక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బూర్గు కృష్ణారెడ్డి**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 30 : చౌటుప్పల మండల కమిటీ సమావేశం కందాల రంగారెడ్డి స్మారక భవనం లో రాగిరి కిష్టయ్య అధ్యక్షతన ముఖ్యఅతిథిగా కృష్ణా రెడ్డి హాజరై మాట్లాడుతూ, మండలంలో నీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను పార్టీ మండల నాయకత్వం శాఖా కార్యదర్శులు పార్టీ సభ్యులు ప్రజలు అత్యధిక స్థానాలను గెలిపించాలని మండల ప్రజలను కోరారు. గత 100 సంవత్సరాలు కలిగిన ఎర్ర జెండా చరిత్ర ఎర్రజెండా నాయకత్వాన అనేక ప్రజా పోరాటాలను నిర్వహించి, ఐదు సంవత్సరాలు ఎంపీపీ, 25 సంవత్సరాలు సింగిల్ విండో చైర్మన్ గా నీతి నిజాయితీగా ప్రజలకు సేవ చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ కు ఉన్నదని, అమరజీవి కందాల రంగారెడ్డి నాయకత్వం నా చౌటుప్పల్ మండలంలో పార్టీని బలోపేతం చేసిన కందాల రంగారెడ్డి స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకుపోవాలని సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కృష్ణారెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్, ఆదిమూలం నందీశ్వర్, పల్లె మధు కృష్ణ, పొట్ట శ్రీనివాస్, బోదాస్ వెంకటేష్, జక్కిడి దేవేందర్ రెడ్డి, కొండే శ్రీశైలం, ఎనమల్ల సంజీవ, మీసాల శీను, కొంతం సుశీల, చెరుకు లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా దేవి ప్రతిష్ట మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిను స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

**విద్య ఉపాధి ఉద్యోగం తో పాటు యువత ఆధ్యాత్మిక వైపు నడవాలి రాపర్తి సురేష్ గౌడ్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో వివేకానంద యువకేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు చేసిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దుర్గాదేవి అమ్మవారి కి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, అమ్మవారిని వేడుకుంటే గ్రామంలోని పాడి,పంటలు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, వ్యాపార అభివృద్ధి గ్రామంలో జరుగుతుందని తెలిపారు, ఈ సందర్భంగా దుర్గాదేవి ఉత్సవ కమిటీ నాయకులు నర్ర ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, సంస్థాన్ గ్రామ సంస్కృతి సంప్రదాయాలు అలవర్చుకొని ఆధ్యాత్మిక వైపు యువత నడవాలని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాకు ఆర్థికంగా సహాయం చేయడంలో ముందుంటారని తెలిపారు నర్రా ప్రశాంత్ రెడ్డి అవార్డు అందజేసిన కార్యక్రమంలో దుర్గాదేవి ప్రతిష్ట ఉత్సవ్ కమిటీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమం సమాజంలో సేవా భావాన్ని ఐక్యతను పెంపొందిస్తుంది

**చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్**





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 30అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 13వ వార్డు రామ్ నగర్ లోని దుర్గా యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం సమాజంలో సేవా భావాన్ని ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు.హిందూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు. ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు. ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ ఉపసర్పంచ్ పాక పద్మ చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ యువజన నాయకులు తొర్పునూరి రవి గౌడ్,మార్గం స్వామి, మార్గం నరసింహ, బెల్లి కృష్ణ, కడెం వెంకటేష్, తొర్పునూరి బాబు, బోదుల మురళి, మార్గం లింగస్వామి, మోగుదాల రాకేష్, జంగయ్య జంగయ్య, చెవగోని మహేష్, ఉత్సాహ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# లాలాపేట్ లో భక్తి శ్రద్ధలతో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 30.... దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు తార్నాక, లాలాపేట, శాంతినగర్, మాణికేశ్వర్నగర్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. లాలా పేటలోని శ్రీ విజయ దుర్గా దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో బిజేపి జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్, బిజేపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుక్క గణేష్ పాల్గొన్నారు. నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శారదా మల్లేష్, నవీన్ మాల, శ్రీనివాసాచారి తదితరులున్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం మనదే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 : వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలంలో జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అనంతరం సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు ప్రజలను మోసం చేసిన వాగ్దానాలే అని విమర్శించారు. కాంగ్రెస్ బాకీ కార్డుల ద్వారా ప్రతి గడప గడపకూ వెళ్లి కాంగ్రెస్ వైఫల్యాలను బహిర్గతం చేయాలని పిలుపునిచ్చారు.కచ్చితంగా కేసీఆర్ నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ డంకా మోగించబోతున్నాం అని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనందు, బీసీ కమిషన్ సభ్యుడు మాజీ శుభప్రద పటే, నాయకులు నాగేందర్ గౌడ్ హాజరయ్యారు.



# మానికేశ్వరి నగర్ సెవెన్ టెంపుల్స్ లో దేవి నవరాత్రుల ఘనంగా నిర్వహించారు.

సికింద్రాబాద్,వార్త మిర్రర్ సెప్టెంబర్ 30.... మాణికేశ్వరీ నగర్ సెవెన్ టెంపుల్ (ఏడుగుళ్లు) లో రవి కుమార్ శర్మ , శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో చండీ హెూమం చేశారు..ఈ హెూమం లో ముఖ్యఆతిది గా ఆలయ కమిటీ చైర్మెన్ గండికోట విజయ్ కుమార్ పాల్గొని పూజ, పూర్ణా హుతి , కార్యక్రమం లో పాల్గొన్నారు.చండీ హెూమం అనంతరం 7.టెంపుల్ లో తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా 9.వ రోజు మంగళవారం అన్నప్రసాదకార్యక్రం నిర్వహించారు. అన్నదాతలుగుర్రం రమేష్ – శ్రీమతి గుర్రం మంజుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఈనెల శరన్నవరాత్రులు మొదలైనప్పటినుండి 23 నుండి అక్టోబర్ 3 వరకు సెవెన్ టెంపుల్స్ లో అమ్మవారి మండపం ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తు న్నారు.అన్నదాతలు గుర్రం రమేష్ – గుర్రం మంజుల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.నరసింహ,రామ్ చరణ్, గోపి ,లక్మన్ ,మోహన్,ఇద్దయ్య,దేవా,లోకేష్, గుణ,శివ, బాచి, వేణు సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

# సింహ వాహనంపై శ్రీవారు శ్రీదేవి, భూదేవి ల సమేతంగా పల్లకిలో ఊరేగింపు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో దసరా బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సింహ వాహనంపై శ్రీవారు శ్రీదేవి, భూదేవి ల సమేతంగా పల్లకిలో పురవీధుల గుండా, శ్రీ వెంకటేశ్వర భజన మండలి వారి గానామృతాల మధ్య ఊరేగుతూ గడి ఆవరణలో అందరికీ దర్శన భాగ్యం కలిగించారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో పండితులు శ్రీరామా చార్యులు, నాయకులు సామల వేణు, కొమ్ముల ఆదిరెడ్డి, నిరటి శ్రీనివాస్, కొల్లూరు వేణు, సోమనారాయణరెడ్డి, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు బోడుగం మల్లారెడ్డి, కనపర్తి శ్రీనివాస్, కొడిమ్యాల లింగమూర్తి, జవాజి నారాయణ గౌడ్, కోటగిరి రాజేశం, నేరెళ్ల లక్ష్మయ్య, ఉట్నూరి హనుమాండ్లు,గంగపుత్ర సంఘ సభ్యులు,బెజ్జరం లక్ష్మి, గట్ల సుప్రియ, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# తార్నాక శ్రీకర శ్రీనివాస్ అపార్ట్మెంట్లో ఘనంగా బతుకమ్మ వేడుక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 30.... తార్నాకలో శ్రీకర శ్రీనివాస్ అపార్ట్మెంట్స్ మెట్రో కాస్ట్ అపార్ట్మెంట్స్ లో శ్రీదేవి రమ మల్లి కంటి రమాదేవి నిర్వహించిన బతుకమ్మ సంబరాలు వైభవంగా జరిగాయి. జిహెచ్ఎంసి మాజీ మేయర్ బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తిక చంద్ర రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపి బతుకమ్మ ఆడారు పెద్దలు చిన్నపిల్లలు బతుకమ్మ సంబరాలు పాల్గొన్నారు.